# గిరిజన చట్టాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించ కూడదు
- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర



2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
ఆదివారం | 26 | ఏప్రిల్ | 2026 ◆ పేజీలు : 8



# సిండికేట్ మాయలో... మద్యం దందా..

2 లో..

## ఏజెన్సీ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల జోరు

ఏటూరు నాగారం, ప్రజాజ్యోతి

ఏటూరు నాగారం ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం వ్యాపారం మళ్లీ సిండికేట్ చేతుల్లోకి వెళ్లినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతకాలం వరకు ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు సాగినా, ఇటీవల మద్యం వ్యాపారులు రహస్యంగా సమావేశమై సిండికేట్‌గా మారడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# కాలేశ్వరం ప్రాజెక్టుపై అనేక అసత్య ప్రచారాలు చేసి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్



- ఈ ప్రభుత్వం మొద్దు ని7ద్రను వీడి, మక్కలను కొనుగోలు చేయాలి
- వరంగల్ ఖమ్మం జాతీయ రహదారి పైన రైతులు, పార్టీ నాయకులతో కలిసి ఎర్రబెల్లి ధర్నా
- బస్తాల కొరతలతో ,లారీలు రాక మండు టెండలలో నానా ఇబ్బందులు పడుతున్న రైతన్నలు
- 11 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేస్తే సగం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయలేదు
- మక్కల రాశులను పరిశీలించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

రాయపర్తి ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం కాలేశ్వరం ప్రాజెక్టు పై అనేక అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను మోసం చేసిందని రాష్ట్ర మాజీ మంత్రి

మిగతా 2 లో...

# మక్కల కొనుగోళ్ల ను మరింత వేగవంతం చేయాలి

- కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్



ఎల్కతుర్తి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) మక్కల కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో మక్కల (మొక్కజొన్నల) కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సందర్శించారు. కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. మక్కల కొనుగోలు కేంద్రానికి ఎంతమంది రైతులు తమ పంట ఉత్పత్తులను తెచ్చారని ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మక్కలను విక్రయించేందుకు అక్కడ ఉన్న రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రవి మాట్లాడుతూ, మక్కల కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగాలని సూచించారు. సరిపడ గన్ని సంచులు కొనుగోలు కేంద్రం వద్ద అందుబాటులో ఉండాలన్నారు. రైతుల నుంచి మక్కలను కొనుగోలు చేసిన వెంటనే లారీల ద్వారా గోదాముకు తరలించాలన్నారు. టార్పిలిన్ కవర్లు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, తహసిల్దార్ ప్రసాద్ రావు, ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ ఆర్ ఐ సదానందం, పిఎసి ఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
- కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
- మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 25 ప్రజా ప్రభుత్వం లోనే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం గణపురం రైతు వేదికలో మండలంలోని కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.మొత్తం 47 మంది లబ్ధిదారులకు రూ. 47,05,452 విలువైన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.అనంతరం మండలంలోని గణపురం, పరశురాంపల్లి,గొల్లపల్లి,చెల్పూర్ లక్ష్మారెడ్డిపల్లి గ్రామాలలో

మిగతా 2 లో...

## కాళేశ్వరం ప్రాజెక్టుపై అనేక అసత్య ప్రచారాలు చేసి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్





(మొదటి పేజీ తరువాయి...)

ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం రాయపర్తి మండల కేంద్రంలోనీ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆయన పార్టీ నాయకులు, రైతులుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రైతుల వినతి మేరకు వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి హైకోర్టు తీర్పుతో వాళ్లు ఇప్పటికైనా మారి రైతులకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సందర్భంగా రైతులు వారం రోజుల నుండి కేంద్రాల వద్ద పడికాపులు కాస్తున్నామని కన్నీరు మున్నీరు అయ్యారు. ప్రభుత్వం ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడాలని కోరారు. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాలలో మొక్కజొన్న పండితే సగం ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేయకపోవడం విద్యురంగా ఉంది అన్నారు. రైతులు మద్దతు ధర 2400 రూపాయలు దళారులకు 1600 నుంచి 1800 కి అమ్ముకుంటున్నారని ఆయన అగ్రహించారు. మొక్కజొన్నల కొనుగోలుపై ఈ ప్రభుత్వం ఇప్పటివరకు నిర్ణయమే తీసుకోలేదని ఆరుగాలం కష్టపడి పండించిన రైతును ఆగం చేస్తున్నారని అన్నారు. ఎన్నికలకు ముందు రైతు డిక్లరేషన్ లో ఈ పంటకు బోనస్ ఇస్తామన్న కాంగ్రెస్ బోగస్ చేసిందన్నారు. కరెంట్ ఇవ్వదు, బోనస్ ఇవ్వదు, రైతు బంధు వేయదు ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి మొక్కలను కొనుగోలు చేసి రైతన్నలను ఆదుకోవాలని ఆయన కోరారు రూ. కార్యక్రమంలో గ్రామ రైతు మండల స్థాయి నాయకులు రైతులు ప్రజలు భారీగా పాల్గొన్నారు.

## గిరిజన చట్టాలపై అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** అధికారులు గిరిజన చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని,చట్టాలను అమలుచేయడంలో నిర్లక్ష్యం వహించకూడదని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.శనివారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అటవీహక్కుల, పేసా,ఎల్ టిఆర్ చట్టాలపై ఎంపీడిఓలు,తహశీల్దార్లు, ఎంపీఓలు,పోలీస్,అటవీ, రెవెన్యూ అధికారులకు గిరిజన చట్టాలపై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర ముఖ్య అతిథిగా హాజరై అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో గిరిజనుల హక్కుల పరిరక్షణ కోసం రూపొందించిన అటవీ హక్కుల చట్టం,పేసా చట్టం, భూ బదిలీ నియంత్రణ (ఎల్ టిఆర్)చట్టాలపై అధికారులకు క్షేత్రస్థాయిలో పూర్తి స్థాయి అవగాహనతో చట్టాలను అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, ఐటిడిఏ ఏపీఓ నాగోరావు, డిఆర్డీఏ పిడి చంద్రశేఖర్, అన్ని మండలాల తహశీల్దార్లు,ఎంపీడిఓలు, ఫారెస్ట్,పోలీస్ అధికారులు, వివిధ గిరిజన సంఘాల నాయకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సిండికేట్ మాయలో... మద్యం దందా..

● ఏటూరు నాగారం, ప్రజాజ్యోతి

**ఏజెన్సీ ప్రాంతాల్లో బెల్ట్ షాపుల జోరు**

**ఏటూరు నాగారం ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో మద్యం వ్యాపారం మళ్లీ సిండికేట్ చేతుల్లోకి వెళ్లినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతకాలం వరకు ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు సాగినా, ఇటీవల మద్యం వ్యాపారులు రహస్యంగా సమావేశమై సిండికేట్‌గా మారడంతో పరిస్థితి పూర్తిగా మారిపోయిందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.**

ప్రస్తుతం మద్యం బాటిళ్లపై రూ.40 నుంచి రూ.60 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. అధికారిక మద్యం దుకాణాల్లోనే కాకుండా బెల్ట్ షాపుల్లో కూడా అధిక ధరలకు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. "అడిగేది ఎవడ్రా?" అన్న ధోరణితో వ్యాపారులు వ్యవహరిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు.

### బెల్ట్ షాపుల్లో కల్తీ మద్యం

ఏటూరు నాగారం, మంగపేట మండలాల్లో బెల్ట్ షాపుల సంఖ్య గల్లీ గల్లీకి పెరిగినట్లు తెలుస్తోంది. అధికారికంగా లభించని మద్యం కూడా ఈ బెల్ట్ షాపుల్లో సులభంగా దొరుకుతుండటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. మంగపేట మండలంలో గుట్టుచప్పుడు కాకుండా భారీగా మద్యం నిల్వలు చేస్తున్నారని, అక్కడి నుంచి ఇతర గ్రామాలకు సరఫరా జరుగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

### మామూళ్ల మత్తులో అధికారులు?

ఎక్సైజ్, పోలీస్ శాఖలు ఈ వ్యవహారంపై కనీస చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రతినెల పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుంటూ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. జనావాసాలు, అంగన్వాడీలు, పాఠశాలలు, దేవాలయాల సమీపంలోనే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నప్పటికీ సంబంధిత శాఖలు స్పందించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### యువతపై తీవ్ర ప్రభావం

మద్యం సులభంగా అందుబాటులో ఉండడంతో యువత పెద్దఎత్తున మద్యానికి బానిసలవుతున్నారని పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తల్లిదండ్రుల ప్రభావంతో యువత కూడా అదే మార్గంలో నడుస్తూ తమ భవిష్యత్తును ప్రమాదంలో పడేస్తున్నారని చెబుతున్నారు. డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్న పోలీస్ శాఖ, మద్యం దుర్వినియోగంపై మాత్రం చర్యలు తీసుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి.

### నిర్వాహకులకు కాసుల పంట

బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు భారీగా పెరగడంతో నిర్వాహకులకు కాసుల పంట కురుస్తోంది. హోల్సేల్ ధరలకు కొనుగోలు చేసిన మద్యం బాటిళ్లను అధిక ధరలకు విక్రయిస్తూ లక్షల్లో డబ్బు ఆర్జిస్తున్నారని సమాచారం.

### చర్యలు తీసుకోవాలి

అధిక ధరలు, కల్తీ మద్యం విక్రయాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ఉద్యమకారుల మండల అధ్యక్షుడు సప్పిడి రామ్ నర్సయ్య మాట్లాడుతూ, "మద్యం ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి. లేనిపక్షంలో మా సంఘం ఆధ్వర్యంలో దశలవారీ ఆందోళనలు చేపడతాం" అని హెచ్చరించారు.

ఏజెన్సీ ప్రాంతాల్లో మద్యం సిండికేట్ వ్యవహారం పై ఉన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు దృష్టి సారించి, అక్రమాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజా ప్రభుత్వంలోనే అన్ని వర్గాలకు సమన్యాయం

(మొదటి పేజీ తరువాయి...)

పి.ఎ.సి.ఎస్ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన సన్న ధాన్యానికి మద్దతు ధర రూ.2389 పాటు బోనస్ 500 లు ఇస్తుందని తెలిపారు, వ్యవసాయ శాఖ అధికారులు కోత మిషన్ల యొక్క ఆర్పిఎం 18 నుండి 20 వరకు బ్లోయర్ ఆన్ లో ఉంచే విధంగా కోత మిషన్ యజమానులకు తెలియజేయాలని ఇలా చేయడం వల్ల ధాన్యంలో తాలు ఉండదని తెలిపారు రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తమ పంటను నేరుగా కొనుగోలు కేంద్రాలకు తెచ్చి విక్రయించాలని సూచించారు. మధ్యవర్తి జోక్యం లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోలు జరుగుతుందని రైతులకు సమయానికి డబ్బులు చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు అలాగే కొనుగోలు కేంద్రాల్లో తేమ ప్రమాణాలు, కొలతలు సక్రమంగా పాటించాలని అధికారులను ఆదేశించారు రైతులు ఎలాంటి సమస్యలు ఎదుర్కొన్నా వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రభుత్వం రైతు



సంక్షేమానికి ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో డి.ఎం సివిల్ సప్లై రాములు,ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అడ్లూరి రాజేశ్వరరావు ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్ గణపురం మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకూరి రాధిక శ్రీనివాస్ మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ విడుదినేని అశోక్ మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి చోటేమియా మామిండ్ల మల్లికార్జున్ గౌడ్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ విలీనం కార్మికుల హక్కులకు బలం

- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి



ఎల్కతుర్తి ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి) ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చరిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుఖినే సంతాజి శనివారం స్థానిక డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించారు. అనంతరం మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతను వ్యక్తం చేశారు. బస్టాండులో డ్రైవర్లుకు కండక్టర్లకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజి మాట్లాడుతూ, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం చరిత్రాత్మక నిర్ణయం అని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని తీసుకున్న ఈ నిర్ణయం వారికి ఆర్థిక భద్రతను కల్పిస్తుందని ఆయన అన్నారు. 11 శాతం పిఆర్సి అమలు చేయడం ద్వారా కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని వారి కుటుంబాలకు ఉపశమనం లభిస్తుందని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ యూనియన్ ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ప్రజాస్వామ్య పరిరక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ చర్యలతో ఆర్టీసీ కార్మికుల హక్కులు మరింత బలపడతాయని వారి సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్మికుల సంక్షేమానికి తీసుకుంటున్న ఇలాంటి నిర్ణయాలు అభినందనీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజితో పాటు టీపీసీసీ సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనా రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోలి రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గొర్రె మహేందర్, మార్కెట్ డైరెక్టర్ గొడిశాల రాజయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శీలం అనిల్ కుమార్, అంబాల స్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి) యూత్ కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు హింగే శ్రీకాంత్, సర్పంచులు శ్రీకాంత్ రెడ్డి, బత్తిని రవీందర్ గౌడ్, ముప్పు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ బొల్లె పోగు రమేష్ బాబు, శనిగరపు వెంకటేష్, అంబాల రమేష్, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్, కోరే పున్నం చందర్, గణేష్ యాదవ్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి మరో క్రషర్ వద్దు



శాయంపేట ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి: హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామంలో ఇంతకుముందే శ్రీ వెంకటేశ్వర క్రషర్ రద్దు పై అనేకసార్లు పోరాడాం అయినా ప్రభుత్వ అధికారులు లంచాలకు దిగజారి క్రషర్ అనుమతి 13 సంవత్సరాల క్రితం ఇచ్చారు. ఇందులో భాగంగా మరో క్రషర్ నూతనంగా వెలబడబోతున్న తరుణంలో గ్రామంలోని ప్రజలు రైతులు ఇప్పటికే అనేకసార్లు నష్టపోయారు. ఈ నష్టంలో రైతులు గ్రామ ప్రజలు ఎవరికి చెప్పలేక గ్రామంలో కలపత్రంల ద్వారా నూతన క్రషర్ అనుమతి రద్దు చేయాలని యుద్ధం మొదలుపెట్టామని గ్రామ ప్రజలు పేర్కొన్నారు, కొత్తగా ఏర్పాటు చేయడానికి సన్న హాలు జరుగుతున్నాయని కొత్తగా ఏర్పాటు చేయబోయే క్రషర్ వద్దని రెండు నెలలుగా ఉప సర్పంచ్ వార్డు సభ్యులు కలెక్టర్, ఎమ్మార్వో, ఆర్డీవో పొల్యూషన్, మైనింగ్ డిపార్ట్మెంట్ కు పలుమార్లు మెమోరండం అందజేసిన కూడా అధికారులు స్పందించకుండా వ్యవహరించడం చాలా బాధాకరమని ఇకనైనా అధికారులు గ్రామ ప్రజల యొక్క నష్టాలను గుర్తించి నూతనంగా ఏర్పాటుకు చేస్తున్నటువంటి స్టోన్ క్రషర్ ను రద్దు చేయాలని, పాత క్రషర్ అనుమతులు రద్దు చేయాలని గ్రామ ప్రజలు కు కరపత్రాలతో ఆందోళన వ్యక్తం తెలియజేస్తూ ఉప సర్పంచ్ వార్డు సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# వేసవిలో త్రాగునీటి సమస్యకు తక్షణ పరిష్కారం

- షాపల్లి సర్పంచ్‌కు గ్రామస్థుల ప్రశంసలు



ఏటూరు నాగారం (షాపల్లి,) ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఏటూరు నాగారం మండలంలోని షాపల్లి గ్రామ సర్పంచ్ ప్రజల సమస్యలపై చురుకుగా స్పందించి ఆదర్శంగా నిలిచారు. షాపల్లి పంచాయతీ పరిధిలోని సంద్రగూడెం గ్రామంలో త్రాగునీటి మోటార్ చెడిపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ వెంటనే స్పందించి సమస్యను అత్యవసరంగా పరిగణించారు. వేసవిలో నీటి కొరత లేకుండా చూడాలనే ఉద్దేశంతో తక్షణమే కొత్త మోటార్‌ను ఏర్పాటు చేయించి, త్రాగునీటి సరఫరాను పునరుద్ధరించారు. దీంతో సంద్రగూడెం గ్రామ ప్రజలకు త్రాగునీటి సమస్య పూర్తిగా పరిష్కారమై, అందరికీ ఉపశమనం కలిగింది. సర్పంచ్ చొరవను గ్రామస్తులు హర్షిస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుక్కల రామయ్య, ఉప సర్పంచ్ వావిలాల నరసింగరావు, అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని సర్పంచ్ సేవలను ప్రశంసించారు. గ్రామ ప్రజల అవసరాలకు వెంటనే స్పందిస్తూ ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని వారు ఆకాంక్షించారు.

# స్వీయ గణనకు సిద్ధం కావాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి



హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25, (ప్రజా జ్యోతి): జనగణన-2027లో భాగంగా ఈనెల 26 నుంచి ప్రారంభమయ్యే స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యూమరేషన్)ను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి చాహత్ బాజ్ పాయి ఆదేశాల మేరకు ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించిందన్నారు. ఆన్ లైన్ లేదా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ద్వారా ఈ ప్రక్రియను సులభంగా పూర్తి చేయవచ్చని పేర్కొన్నారు. ఇందుకోసం అధికారిక వెబ్ సైట్ లో లాగిన్ అయి, కుటుంబ పెద్ద వివరాలు నమోదు చేసి ఓటీపీ ద్వారా ధృవీకరించుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా, గ్రామం, పిన్ కోడ్ వంటి వివరాలతో పాటు గూగుల్ మ్యాప్ లో నివాస స్థలాన్ని గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. కుటుంబానికి సంబంధించిన సుమారు 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేసిన తర్వాత వివరాలను మరోసారి పరిశీలించి సమర్పించవచ్చన్నారు. సమర్పణ అనంతరం 11 అంకెల ఐడి నెంబర్ లభిస్తుందని, దానిని భద్రంగా ఉంచుకోవాలని సూచించారు. తరువాత ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్ కు ఆ ఐడిని చూపిస్తే ధృవీకరణ పూర్తవుతుందని తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రామ్ దయాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం



దామెర, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని దామెర మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ మహేంద్ర ఆధ్వర్యంలో హనుమకొండ లోని ప్రశాంతి కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యార్థులు ర్యాలీ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మలేరియా వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలు, పరిశుభ్రత ప్రాముఖ్యతపై వివరించారు. మలేరియా దోమల ద్వారా వ్యాపించే ప్రమాదకర వ్యాధి అని, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. దోమల నివారణ కోసం మస్కిటో నెట్స్ వినియోగం, శుభ్రత పాటించడం, ఫాగింగ్ వంటి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రజలు ఆరోగ్యంపై మరింత శ్రద్ధ చూపాలని, చిన్న లక్షణాలు కనిపించినా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీల కుల ధృవీకరణ పత్రాలు రద్దు చేయాలి

- దళిత ప్రజా సంఘాలు డిమాండ్

ఏటూరు నాగారం ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి క్రైస్తవ మతంలోకి మారిన ఎస్సీల కుల ధృవీకరణ పత్రాలను రద్దు చేయాలని, వారికి ఎస్సీలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాల లబ్ది నిలిపివేయాలని దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ వర్గానికి చెందిన కొంతమంది క్రైస్తవ మతంలోకి మారినప్పటికీ, ఇంకా ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలను ఉపయోగిస్తూ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికలలో ఎస్సీ రిజర్వేషన్ ఉపయోగించుకొని అక్రమంగా ప్రజాప్రతినిధులుగా అక్రమంగా అవకాశాలుపొందుతున్నారని ఆరోపించారు. ఇది నిజమైన అర్హులైన ఎస్సీలకు అన్యాయం అవుతోందని పేర్కొన్నారు. ఇటీవల డిసెంబర్ 25 క్రిస్మస్ సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా మండలాల వారీగా, గ్రామాల వారీగా ఎస్సీ క్రిస్టియన్లకు క్రిస్టియన్ కిట్లు పంపిణీ చేసినట్లు ఆరోపిస్తూ, వాటి వివరాలను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, జనాభా లెక్కల సమయంలో ప్రభుత్వం ఎస్సీలలో ఒక్క క్రిస్టియన్ కూడా నమోదు కాకపోవడం ఆశ్చర్యకరమని పేర్కొన్నారు. ఎస్సీలు క్రైస్తవ మతంలోకి మారితే జనాభా లెక్కల్లో క్రైస్తవులుగా ఎందుకు నమోదు కాలేదని ప్రశ్నించారు. ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, అర్హత లేని వారికి ప్రయోజనాలు అందకుండా చర్యలు తీసుకోవాలని, నిజమైన లబ్దిదారులకు న్యాయం చేయాలని దళిత ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. సుప్రీం కోర్టు తీర్పు ను వెంటనే అమలు చేయాలని. గ్రామ స్థాయి నుంచి దళిత క్రిస్టియన్లలో గుర్తించాలని. వారికి దళిత క్రిస్టియన్ గా గుర్తించి బీసీ సర్టిఫికెట్ జారీ చేయాలని కోరారు. లేని పక్షంలో గ్రామస్థాయి నుంచి రాష్ట్రవ్యాప్తంగా దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# ఊరుగొండ గ్రామంలో బాలిక మిస్సింగ్



దామెర, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి): దామెర మండలం ఊరుగొండ గ్రామంలో బాలిక మిస్సయింది. గ్రామానికి చెందిన చాపర్తి సాత్విక (13) అను బాలిక శనివారం మధ్యాహ్నం సుమారు 3.00 గంటల నుండి వారి ఇంటి వద్ద కనిపించ లేదు. బాలిక తల్లి చాపర్తి కోమల ఫిర్యాదు మేరకు దామెర ఎస్సై కొంక అశోక్ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. బాలిక ఎత్తు 4 అడుగుల 2 అంగుళాలు, చామన చాయ రంగులో ఉండి గుండ్రటి ముఖం కలిగి ఉంటుంది. బాలిక కనిపించకుండా పోయిన సమయంలో ఆరెంజ్ కలర్ పంజాబీ డ్రెస్ మరియు వైట్ కలర్ స్కార్ఫ్ ధరించింది. బాలిక ఆచూకీ తెలిసినవారు కింది నెంబర్లకు 8712685228 (ఎస్సై దామెర), 8712685020 (సిఐ దామెర) సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణీ

- సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కార్యక్రమంగ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి శనివారం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎండల తీవ్రత ఎక్కువ ఉన్నందున కూలీలు ఏ సబితాపానికి ఇబ్బంది పడకూడదు అని ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ కుమార్ పంచాయత్ సెక్రెటరీ వల్లె వినోద్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మలేరియా దినోత్సవం సందర్భంగా గ్రామసభ

- -మలేరియా నివారణ మన అందరి బాధ్యత



**రఘునాథపల్లి, ఏప్రిల్ 25 ( ప్రజాజ్యోతి )**రఘునాథపల్లి మండల కేంద్రంలోని కుసుంబాయి తండా గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామసభను సర్పంచ్ కొర్ర స్వరూప రాజేందర్ నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మలేరియా దోమల ద్వారా వ్యాపించే వ్యాధి కాబట్టి గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, చెత్తను పేరుకుపోనివ్వకుండా చూడడం, రాత్రి సమయంలో దోమల నివారణ చర్యలు తీసుకోవడం ద్వారా మలేరియాను నివారించవచ్చని తెలిపారు.అనంతరం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, రామన్నగూడెం ప్రాంతంలో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవడంతో పాటు మురికి ప్రాంతాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్, ఆశా వర్కర్, అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రాజకీయ పార్టీగా టీఆర్ఎస్

- తెలంగాణ రాష్ట్ర సేన ఆవిష్కరణ
- పార్టీ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న బోడ అనిల్ కుమార్.



**నర్సంపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )** నూతన శకానికి నాంది పలుకుతూ,కల్వకుంట్ల కవిత నాయకత్వంలో టీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్ర సేన పార్టీగా ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ బోడ అనిల్ కుమార్ నాయక్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ప్రాంతానికి చెందిన పలు నాయకులు కూడా హాజరై పార్టీ ఆవిష్కరణకు తమ మద్దతు తెలిపారు.రాష్ట్ర రాజకీయాల్లో కొత్త మార్పులకు దారితీయాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయాలని డాక్టర్ బోడ అనిల్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# అంగన్వాడి కేంద్రాలలో పోసిన పక్వాడ ముగింపు కార్యక్రమం





**నర్సంపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణం పరిధిలోని నర్సంపేట – 4 అంగన్వాడి కేంద్రంలో విద్యా సంవత్సరం పోషణ పక్వాడా ముగింపు సందర్భంగా.సీడీపీఓ అధ్యక్షతన నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే పోషక ఆహార ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గర్భిణీలు, బాలింత స్త్రీలు,వారి పిల్లలు ఆరోగ్యంగా ఉండాలన్న సంకల్పంతో ఒక పూట భోజనంతోపాటు,పాలు,గుడ్లు అందిస్తున్నారని అన్నారు.దీనిని అందరూ సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని కోరారు..నర్సంపేట 4 అంగన్వాడి కేంద్రం అందరికీ ఆదర్శంగా పనిచేస్తుందని అభినందించారు.సీడీపీఓ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఆటపాటలు,విద్యను అందిస్తూ పాఠశాలకు సంసిద్ధులను చేస్తున్నాము అని అన్నారు.5 సంవత్సరాలు పూర్తయిన పిల్లలను పాఠశాలలో జాయిన్ చేయించుకుంటున్నాము అని తెలియజేశారు.. దానిలో భాగంగానే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించుకోవడం జరిగింది అని తెలిపారు.

కౌన్సిలర్ ఏ ఎల్ ఎం ఎస్ సి కమిటీ చైర్మన్ రోజా రాణి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో ఎక్కువమంది పిల్లలు లబ్ధిదారులు ఉన్నారని,పాఠశాల భవనంలో రెండు రూములే ఉన్నందున చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,నర్సంపేట శాసనసభ్యులు మాధవ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారితో మాట్లాడి అంగన్వాడి కేంద్ర భవన నిర్మాణం కోసం కృషి చేస్తామని అన్నారు. 19వ వార్డు కౌన్సిలర్ ఎలకంటి విజయ్ కుమార్ మాట్లాడుతూ19,20 వార్డుల పరిధిలో గల ఈ అంగన్వాడీ కేంద్రంలో టీచర్స్ సిబ్బంది మెరుగైన సేవలు అందిస్తున్నారని కొనియాడారు, సమాజానికి ఉపయోగపడే అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని,అంగన్వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిల్లల తల్లులకు తెలిపారు.స్థానిక అంగన్వాడి టీచర్ నల్ల భారతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ మే నెలలో సెలవులు ఇస్తూ టి హెచ్ ఆర్ ఇవ్వడానికి ఆదేశాలు ఇచ్చినందున తల్లి బిడ్డలు పౌష్టికాహారం తీసుకోవడంతో పాటు,వేసవి నెలలో పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని,చల్లని వాతావరణంలో ఉంచుతూ వారి ఆరోగ్య సంరక్షణలో జాగ్రత్తలు తీసుకోవాలని తల్లులకు తెలిపారు.అనంతరం మున్సిపల్ చైర్పర్సన్,సీడీపీఓ, కౌన్సిలర్స్ చేతుల మీదుగా పిల్లలందరికీ గ్రాడ్యుయేషన్ డే సెలబ్రేషన్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్స్ శ్రీరామోజు రోజా రాణి,ఎలకండి విజయ్ కుమార్, పొన్నాల మనిషా,సూపర్వైజర్ అరుణ, పోషణ అభియన్ కోఆర్డినేటర్ శ్రీలత, అంగన్వాడీ టీచర్స్ నల్లా భారతి,ఎండీ గౌసియా,ఆయా సునీత,విద్యా కమిటీ చైర్మన్ క్యాతం తేజశ్రీ,ఆశా కార్యకర్తలు రాజమణి,రమ,ఆర్ పి లు రజిత, ఉమ, ఏ ఎల్ ఏం ఎస్ సి కమిటీ సభ్యులు చంకేసిఅనిత,గూడూరు రమ్య, చామంతుల మానస,పొనగంటి సహస్ర, బూస ప్రవళిక,మౌనిక,సిద్రా ముజాహిద్,నుస్రత్,సాజియా,ఆసిఫా,కవిత, సుస్మిత , దివ్య, శిరీష , సరిత , తల్లులు వారి పిల్లలు పాల్గొన్నారు.

## నర్సంపేటలో మే 5న జరిగే హిందూ ధర్మ సమ్మేళనం గోడపత్రికల ఆవిష్కరణ

- -రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

**నర్సంపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)** నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో హిందూ ధర్మ సమ్మేళన సమితి సభాధ్యక్షులు సింగిరికొండ మాధవశంకర్ గుప్తా, గౌరవ అధ్యక్షులు మోతె సమ్మిరెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి పోలబోయిన మురళీధర్ ల ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం గోడపత్రికలను ఆవిష్కరించి ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, హిందూ ధర్మ సమ్మేళన సమితి నర్సంపేట డివిజన్ ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ భారతదేశం అంటేనే హిందుత్వానికి ప్రతిరూపమని కులాలుగా మతాలుగా వేరైనా భారతదేశపు గడ్డమీద పుట్టిన మనమంతా హిందువులమేనని హిందువుగా గర్వించు హిందువుగా జీవించు గడప లోనే కులం గడప దాటితే హిందువులం అనే నినాదంతో ప్రతి ఒక్క హిందు సాంప్రదాయాన్నిరాబోయే తరాలకు అర్థమయ్యేలా ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ముందుకు రావాలని అన్నారు. వచ్చే నెల అనగా మే 5న నర్సంపేట పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో పెద్ద ఎత్తున జరిగే హిందూ సమ్మేళనం కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గం నుండి కులమతాలకు అతీతంగా హిందువులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు దార్ల రమాదేవి, కమిటీ సభ్యులు గుడిపూడి అరుణ, అయినవోలు కృష్ణమూర్తి, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ మోహన్ రావు, వేములపల్లి సుబ్బారావు, మేడవరపు కమలాకర్ రావు, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్, కొల్లూరి లక్ష్మీనారాయణ, వాసు నాయక్, కురిమిల్ల సుదర్శన్, చిలువేరు కొమ్మాలు, మల్యాల ప్రవీణ్, మహదేవుని జగదీష్, మల్యాల వినయ్, సింగిరికొండ రవీందర్, వేల్పుల కన్నయ్య, దొడ్డ వేణు, దేశి రాము, సర్వేశం తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేస్తాం

- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి)**అర్హులైన పాత్రికేయులకు అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మీడియా అక్రిడేషన్ చైర్మన్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం రోజున జిల్లా ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వం మధ్య సమాచార వారధులుగా పాత్రికేయులు కీలక పాత్ర పోషిస్తారని, జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు.అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. 2026–2028 సంవత్సరాలకు చెల్లుబాటు అయ్యే అక్రిడిటేషన్ కార్డుల కోసం ఆన్లైన్ దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన జర్నలిస్టులకు కార్డులు జారీ చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా డీపీఆర్వో ఆన్లైన్ దరఖాస్తుల ప్రక్రియపై వివరాలు వెల్లడించారు. దరఖాస్తుల పరిశీలనలో సంస్థ గుర్తింపు పత్రం, విద్యార్హతలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు మీడియా ప్రతినిధుల నుంచి 330 ఆన్లైన్ దరఖాస్తులు అందాయని, వాటిని ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాలని డీపీఆర్వోను ఆదేశించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, డీపీఆర్వో శీలం శ్రీనివాస్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు క్యాతం సతీష్ కుమార్, మంతెన సమ్మయ్య, ఎర్రం సతీష్ కుమార్, మోబిన్ అహ్మద్, జి. సారేశ్వరరావు, పాలకుర్తి మధు తదితరులు పాల్గొన్నారు.

# నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ సంకీర్త్




**భూపాల్ పల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )**
భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఆధ్వర్యంలో నెలవారి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.
ఈ సమావేశంలో అండర్ ఇన్వెస్టిగేషన్‌లో ఉన్న గ్రేవ్, నాన్-గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ, మిస్సింగ్ కేసుల వివరాలను సమగ్రంగా సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన, వేగవంతమైన దర్యాప్తు జరిపి బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.అత్యాచార, పోక్సో కేసులను నిర్ణీత గడువుల్లో పూర్తి చేసి నిందితులను కోర్టు ముందు నిలపాలని స్పష్టం చేశారు. జిల్లాలో లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేయాలని, ఎఫ్ఎస్ఎల్ రిపోర్టులు పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పురోగతి సాధించాలని, సీసీ కెమెరాల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విసిబుల్ పోలీసింగ్ అమలు చేస్తూ ప్రతిరోజూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.విధుల్లో అలసత్వం వహించినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అలాగే పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలను ఓపికగా విని,సమయానుకూలంగా స్పందించాలని సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మ పురస్కారాల కొరకు అర్హులైన చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

- చేనేత, జౌళి శాఖ, సహాయ సంచాలకులు, పి. చౌడేశ్వరి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి ):** 2027 గణతంత్ర దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం వారు ప్రకటించే పద్మ పురస్కారాల కొరకు అర్హులైన చేనేత కళాకారుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ, సహాయ సంచాలకులు, పి. చౌడేశ్వరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని వినియోగించుకొని అర్హులైన చేనేత కళాకారులు తమ ప్రతిపాదనలను ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. దరఖాస్తు సమర్పణను 15 మార్చి 2026 నుండి 31 జూలై 2026 లోపు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ ద్వారా సమర్పించిన దరఖాస్తులు మాత్రమే పరిగణన లోకి వస్తాయని, చివరి తేదీ తర్వాత దరఖాస్తులు స్వీకరించడం జరగదని స్పష్టం చేశారు. http//padmaawards.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## సమ్మెకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి మా యొక్క కృతజ్ఞతలు



**రఘునాథపల్లి, ఏప్రిల్ 25( ప్రజాజ్యోతి )**ఆర్టీసీలో కార్మికుల హక్కుల సాధన కోసం జరిగిన సమ్మెలో మా తోటి కార్మికుడు శంకర్ గౌడ్ మృతి బాధాకరమని, ఆర్టీసీ కార్మికుల కొరకు వారి ప్రాణత్యాగం చేసినందుకు వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నాము. మా యొక్క సమ్మెకు మద్దతు తెలిపిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గారికి వారి పార్టీ నాయకులకు మరియు మాజీ ఎమ్మెల్యే రాజారెడ్డి గారికి, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులకు, ఎమ్మార్పీఎస్, సిపిఎం, సిపిఐ, బిజెపి, వివిధ సంఘాల నాయకులకు, మాకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నమని జనగామ డిపో జేఏసీ నాయకులు కుర్ర సురేందర్ గౌడ్, యాదగిరి, వీరేందర్, మమత, నరసయ్య, భద్రయ్య లు తెలిపారు.

## వడదెబ్బతో వృద్ధురాలు మృతి

- ఆదుకోవాలని సర్పంచ్ రడం భారత్ కుమార్ విజ్ఞప్తి..



**గీసుగొండ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి ):**తీవ్రమైన ఎండల ప్రభావంతో మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన ఎం.డీ యాకుబీ (65) అనే వృద్ధురాలు వడదెబ్బ తగిలి శనివారం మృతి చెందారు. మృతురాలు యాకుబీ శుక్రవారం కూలీ పనుల నిమిత్తం మిరప తొడిమలు వేరటానికి వెళ్లారు.సా యం త్రం ఇంటి కి వచ్చిన తర్వాత ఆమె తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.శనివారం ఉదయం విరేచనాలు కావడంతో కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో,మెరుగైన వైద్యం కోసం వరంగల్ యం జి యం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే ఆమె కన్నుమూశారు.మృతురాలికి భర్త,కుమారుడు,కుమార్తె ఉన్నారు.యాకుబీ కు టుంబం అత్యంత నిరుపేద కుటుంబమని,వారికి కనీసం సాగు భూమి కూడా లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాంపూర్ సర్పంచ్ రడం భరత్ కు మార్,హనుమాన్ దేవాలయ కమిటీ ఛైర్మన్ తాబేటీ వెంకటేశ్వర్లు ..ఎండల తీవ్రతకు బలైపోయిన ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని కోరారు.మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి బాసటగా నిలవాలని వారు విజ్ఞప్తి చేశారు.

## గీసుగొండలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం..!



**గీసుగొండ , ఏ ప్రిల్2 5 ( ప్రజా జ్యోతి ):**గీసుగొండ మండల పరిధిలోని కోనాయమాకుల గ్రామ శివారులో,శిరీష బాబురావు మక్కజొన్న చేనులోని వేప చెట్టు కింద సుమారు 30 నుండి 35 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని మగ వ్యక్తి మృతదేహంగా లభ్యమైనట్లు గీసుకొండ సీఐ డి.విశ్వేశ్వర్ తెలిపారు.మృతుని ఆనవాళ్లు సుమారు 5 అడుగుల 6 అంగుళాల ఎత్తు,చామనచాయ వర్ణం కలిగి ఉన్నాడని, ఎరుపు రంగు ఫుల్ షర్ట్,తెలు పు రంగు బనియన్,నలుపు రంగు జీన్స్ ప్యాంట్(ఎరుపు బిళ్ళలు ఉన్నవి),గోధుమ (బెల్లం) రంగు బెల్ట్,బ్లూ కలర్ డ్రాయర్ ధరించి ఉన్నాడని అలాగే మెడలో,కుడి చేతికి నడుముకు ఎరుపు రంగు దారాలు ఉన్నాయని సీఐ తెలిపారు.కోనేయమాకుల గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని,మృతదేహాన్ని వరంగల్ యం జి యం ఆసుపత్రి మార్చురీ లో భద్రపరిఛామన్నారు.మృతుని వివరాలు తెలిసిన వారు గీసుగొండ పోలీస్ స్టేషన్‌నుకు సంబంధించిన ఫోన్ నంబర్లు 8712685240 (సి ఐ )8712685250 (యస్ ఐ )8712685031(పోలీస్ స్టేషన్) సంప్రదించగలరని సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు.

## జేతురాము తండాలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన గ్రామ సర్పంచ్

- గుగులోతు స్వప్న విజయ్

**రాయపర్తి ఏప్రిల్ 25 ప్రజా జ్యోతి**రాయపర్తి మండలంలోని జత్రం తండా గ్రామ పంచాయతీ లో శనివారం గుగులోతు లక్ష్మణ్ ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకోగా ఆ గృహాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన గ్రామ సర్పంచ్ గుగులోతు స్వప్న కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోత్ రవి మాజీ ఎంపీటీసీ గూగులోత్ విజయ్ వార్డ్ సభ్యులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణలో ఆదర్శంగా నిలుస్తున్న ఆశ కార్యకర్త దంపతులు



**గీసుకొండ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి ):**ప్లాస్టిక్ రహిత సమాజం కోసం మచ్చాపూర్ గ్రామానికి చెందిన ఆశ కార్యకర్త బిల్ల రాధిక,ఆమె భర్త మహేష్ తమ వంతు సామాజిక బాధ్యతను చాటుకుంటున్నారు.గ్రామంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ఈ దంపతులు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.మహేష్ గ్రామంలో కిరాణం షాపు,కూరగాయల విక్రయ దుకాణాన్ని నిర్వహిస్తున్నారు.సాధారణంగా ఇక్కడికి వచ్చే వినియోగదారులు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను కోరడం సహజం.అయితే, పర్యావరణానికి ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాన్ని గుర్తించిన ఈ దంపతులు,తమ దుకాణానికి వచ్చే ప్రతి కస్టమర్‌కు ప్లాస్టిక్ బ్యాగులకు బదులుగా క్లాత్ (బట్ట)సంచులను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు.ఎలాంటి లాభాపేక్ష లేకుండా,తమ సొంత ఖర్చులతో క్లాత్ సంచులను తయారు చేయించి వినియోగదారులకు అందిస్తున్నారు.ప్లాస్టిక్ వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల పై గ్రామస్థులకు అవగాహన కల్పిస్తూ,ప్రతి ఒక్కరూ ఇంటి నుండి వచ్చేటప్పుడే బట్ట సంచులను వెంట తెచ్చుకోవాలని వారు కోరుతున్నారు.ఈ సందర్భంగా రాధిక దంపతులు మాట్లాడుతూ..పర్యావరణన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యత అని,అందుకే మా దుకాణానికి వచ్చే వారికి ప్లాస్టిక్ బ్యాగులు ఇవ్వకూడదని నిర్ణయించుకున్నామనన్నారు.మా వంతు ప్రయత్నంగా ఉచితంగా బట్ట సంచులను అందిస్తున్నామని,గ్రామస్థులందరూ ప్లాస్టిక్ వాడకాన్ని మాని,పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు.

### »» డిపిఓ అభినందనలు..

పర్యావరణం పై మమకారంతో ఆశ కార్యకర్త రాధిక తన భర్త మహేష్ చేస్తున్న కృషికి జిల్లా పంచాయతీ అధికారి కటకం కల్పన ఫోన్లో అభినందనలు తెలిపారు

## ఏబీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేలాది మందికి ఉచిత మజ్జిగ పంపిణీ

**గీసుగొండ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి ):**ఎండల తీవ్రత దృష్ట్యా కొమ్మాల సంతకు వచ్చే ప్రజలకు,రైతులకు,వ్యాపారులకు ఉపశమనం కల్పించాలనే సంకల్పంతో అల్లం బాలకిషోర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం భారీ స్థాయిలో ఉచిత శీతల మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కొమ్మాల అంగడి ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,గీసుకొండ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్,అల్లం మర్రెడ్డిలు పాల్గొని 1500 కిలోల పెరుగుతో తయారు చేసిన మజ్జిగా పంపిణీని ప్రారంభించారు.సుమారు 2,500 మందికి పైగా రైతులు, పశువుల వ్యాపారులు,ప్రయాణికులు తమ దాహార్తిని తీర్చుకున్నారు.ప్రముఖ పారిశ్రామిక వేత్త, ఏబీఆర్ ట్రస్ట్ నాయకురాలు అల్లం స్వప్న బాల కిషోర్ రెడ్డిల ఆలోచన మేరకు,ప్రజల ఆరోగ్యం,సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా మండలంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న అల్లం బాల కిశోర్ రెడ్డి-స్వప్న దంపతులను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.గత రెండు వారాలుగా సాగుతున్న ఈ కార్యక్రమం ఎండలు తగ్గే వరకు ప్రతి శనివారం ఈ ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొమ్మాల సర్పంచ్ కన్నెబోయిన యమున ప్రవీణ్,రాంపూర్ సర్పంచ్ రడం భరత్ కుమార్,దస్రుతండ సర్పంచ్ కేలోతు అమృత బిక్షపతి,సూర్య తండా సర్పంచ్ బాణోతు రాఘవేంద్ర,మాజీ ఎంపీటీసీ బానోతు శ్రీనివాస్,మాజీ సర్పంచ్ కేలోతు స్వామి,మాదాసి రాంబాబు,రేవంత్ రాథోడ్,తుప్పరి ఉదయ్,ఎడ్ల బాబు,మధు,బోగి శ్రీనివాస్,పలు గ్రామాల నాయకులు,కార్యకర్తలు ఏబీఆర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## కార్యదర్శి రంజిత్ సేవలు అభినందనీయం

- చెన్నారావుపేటలో ఘనంగా వీడ్కోలు.. కొత్త కార్యదర్శికి స్వాగతం



**చెన్నారావుపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )** చెన్నారావుపేట గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసి, ఇటీవల బదిలీపై వెళ్తున్న కటా రంజిత్ కి శనివారం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్ రంజిత్ ని శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి జ్ఞాపికను బహూకరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రంజిత్ తన పదవీ కాలంలో అంకితభావంతో పనిచేసి గ్రామ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజలకు, పాలకవర్గానికి మధ్య వారధిలా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇదే క్రమంలో చెన్నారావుపేట నూతన గ్రామ కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నర్సయ్యకి సర్పంచ్, ఉప సర్పంచ్, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. గ్రామాభివృద్ధికి ఆయన తనవంతు సహకారాన్ని అందిస్తూ, ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేయడంలో చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు,గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ఇంజన్ మీద పడి విద్యార్థి మృతి



**పాలకుర్తి ఏప్రిల్ 25 / ప్రజా జ్యోతి /** మండలం లోని గూడూరు గ్రామానికి చెందిన కాసోజు ఉమా బ్రహ్మచారి దంపతుల ద్వితీయ కుమారుడు కాసోజు సాయి సంగీత్ (15) శనివారం మృతి చెందియాడని మృతుని తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం యాదనాల రజిత చిరంజీవి దంపతుల కుమారుడు యాదనాల నితిన్ ట్రాక్టర్ పై వ్యవసాయ భావి వద్దకు వెళ్లాలని ఇంటి వద్ద నుండి తీసుకువచ్చి ట్రాక్టర్ పై వ్యవసాయ భావి వద్దకు వెళుతదగా గూడూరు, మురుసుగడ్డ తండా మధ్యలో మూల మలుపు వద్ద ట్రాక్టర్ ఇంజన్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గొయ్యిలో పడిందని తెలిపారు. ట్రాక్టర్ పై కూర్చున్న సాయి సంగీత్ గొయ్యిలో పడదంతో సాయి సంగీత్ పై ట్రాక్టర్ ఇంజన్ పడిందని తెలిపారు. ట్రాక్టర్ నడపుతున్న మైనర్ బాలుడు నితిన్ ట్రాక్టర్ పై నుండి క్రిందికి దూకగా సాయి సంగీత్ అక్క డికక్కడే మృతి చెందా డని తెలిపారు. పదవ తరగతి పరీక్ష వ్రాసి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టున్న సాయి సంగీత్ మృతి చెందడంతో గూడూరు గ్రామంలో విషాదం నెలకొంది. స్నేహబంధం ప్రాణం తీసిందని సాయి సంగీత్ తల్లిదండ్రులు బోరున విలపించారు. మృతుడి తండ్రి బ్రహ్మచారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై దూలం పవన్ కుమార్ తెలిపారు.

## వేసవి దాహానికి చలివేంద్రం ఏర్పాటు




**చిట్యాల ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్ 25,** వేసవి తాపానికి ప్రజల దాహం తీర్చడానికి చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు సర్పంచ్ తౌటం లక్ష్మి అన్నారు. శనివారం మండల కేంద్రం, చౌరస్తాలోని ప్రెస్ క్లబ్ ముందు, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ లక్ష్మి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని వేసవి కాలంలో ప్రజలు ప్రతి నిత్యం వారి అవసరాల నిమిత్తం బస్టాండ్ వస్తుంటారని , ప్రజల దప్పిక తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు సర్పంచి లక్ష్మి తెలిపారు . ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్, వార్డు మెంబర్లు తౌటం నవీన్, జెట్టి కుమార్, మైదం శ్రావ్య– శ్రీకాంత్ , పంచాయతీ కార్యదర్శి దేవేందర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ కమిటీలా?

- కాంగ్రెస్‌కు ఓటమి భయం పట్టుకుంది
- రైతు భరోసా, బీమా అటకెక్కించారు.. యూరియా కోసం తిప్పలు
- రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు
- బీఆర్ఎస్ యువ నాయకుడు మూడు రమేష్ నాయక్



**చెన్నారావుపేట ఏప్రిల్ 25 (ప్రజా జ్యోతి )** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలకు (పిఏసిఎస్) ఎన్నికలు నిర్వహించకుండా, నామినేటెడ్ పద్ధతిలో కాంగ్రెస్ కార్యకర్తలకు పదవులు కట్టబెట్టాలనుకోవడం అప్రజాస్వామికమని బిఆర్ఎస్ పార్టీ మండల యువ నాయకులు, రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు మూడు రమేష్ నాయక్ మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ధ్వజమెత్తారు.

**దొడ్డిదారిన పదవుల పంపకం**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఒరిగిందేమీ లేదని, ఎన్నికలు పెడితే ఓటమి ఖాయమనే భయంతోనే ప్రభుత్వం దొడ్డిదారిన నామినేటెడ్ కమిటీలను వేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని విమర్శించారు. ఇది దొంగలు దొంగలు కలిసి ఊర్లు పంచుకున్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. ప్రభుత్వానికి దమ్ముంటే వెంటనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

**రైతన్నకు తప్పని గోస**

రైతుల సంక్షేమం గురించి చిలక పలుకులు పలికిన నాయకులు నేడు వారి కష్టాలను పట్టించుకోవడం లేదని రమేష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా ఎగవేత రెండేళ్లలో మూడుసార్లు రైతు భరోసా నిధులు ఇవ్వకుండా రైతులను వంచించారని విమర్శించారు.

**మక్కల కొనుగోలులో వైఫల్యం**

మండలానికి ఒక సెంటర్ ఓపెన్ చేసి చేతులు దులుపుకున్నారని, కనీసం బస్తా సంచులు లేక రైతులు హరి గోష పడుతున్నారని ధ్వజమెత్తారు. ఒకటి రెండు లారీలు ఎగుమతి చేసి మిగతా సరుకును సెంటర్లలోనే వదిలేశారని, తక్షణమే బస్తాలు సరఫరా చేయకుంటే రైతులు రోడ్డెక్కక తప్పదని హెచ్చరించారు.

**కనుమరుగైన రైతుబీమా**

గతంలో అమలైన రైతుబీమాను అటకెక్కించారని, వేల సంఖ్యలో క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉండటంతో బాధిత కుటుంబాలు సాయం కోసం ఎదురుచూస్తున్నాయని పేర్కొన్నారు.

**యూరియా కోసం కన్నీళ్లు**

వ్యవసాయానికి విద్యుత్ కోతలు మళ్లీ మొదలయ్యాయని, కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కనీసం యూరియా కూడా సక్రమంగా అందించలేక, 'యాప్' పేరుతో కొత్త నిబంధనలు తెచ్చి రైతుల కళ్లలో కన్నీళ్లు పెట్టిస్తున్నారని ఆరోపించారు. కౌలు రైతులను, రైతు కూలీలను ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. మద్దతు ధర కల్పించడంలోనూ, ధాన్యం సేకరణలోనూ ప్రభుత్వం రైతులను వేధిస్తోందని, ఈ ప్రజా వ్యతిరేక విధానాల వల్లే కాంగ్రెస్ ఎన్నికలకు వెళ్లేందుకు భయపడుతోందని రమేష్ నాయక్ స్పష్టం చేశారు.

## ప్రజల దాహార్తి తీర్చేందుకే బోరు బావి ఏర్పాటు

- సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 25** వేసవి కాలంలో ప్రజలకు మంచినీటి దాహార్తి తీర్చేందుకే బోర్లకు మోటార్లు బిగించినట్లు గణపురం సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ అన్నారు. శనివారం నర్సరీ ప్రాంతంలో వేసిన బోర్ కు మోటర్ బిగించి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజలు ఇబ్బందులు పడవద్దనే ఉద్దేశ్యంతో సకాలంలో బోర్లకు మోటర్లు బిగించామన్నారు. గ్రామంలో ప్రతి వీధికి మంచినీటి సమస్య లేకుండా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రస్తుతం బోర్ కు నర్సరీ తో పాటు ప్రజలు వాడుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఓరంగంటి కృష్ణ గౌడ్. వార్డ్ సభ్యులు కోడెపాక అనిల్ గ్రామస్థులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళ గోశాల గోమాతలకు దాన బస్తాల వితరణ



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 25** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గోశాల గోమాతలకు మండలంలోని పరశురాంపల్లి గ్రామానికి చెందిన ఉడుత తిరుపతి, సంధ్య దంపతులు సంధ్య తండ్రి నగరంపల్లి గ్రామానికి చెందిన గొర్రె లింగయ్య 9 సంవత్సరాల వర్ధంతి సందర్భంగా దాన బస్తాలను అందజేశారు. ప్రతి సంవత్సరం వర్ధంతి సందర్భంగా గోశాలకు దాన బస్తాలు అందజేయడం. ఆనవాయితీగా వస్తుంది. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. గోశాల గోమాతలకు దాన బస్తాలను అందజేసిన తిరుపతి, కోట గుళ్ళ పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## తాసిల్దార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 25** ఇటీవల నూతన తాసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన అడ్లూరి రాజేశ్వర్ రావు ను శనివారం ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ వైస్ చైర్మన్ దూడపాక శంకర్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, వార్డు సభ్యులు కోడెపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ మహా సభను విజయవంతం చేయాలి



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 25** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ మహాసభను విజయవంతం చేయాలని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు కండే రవి విజ్ఞప్తి చేశారు. శనివారం గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు 26 ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బాలాజీ ఏసీ కన్వెన్షన్ హాల్లో బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆవిర్భావ మహాసభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిథిగా ధర్మసమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బీసీ, ఎస్సీ, ఎస్టీ రాష్ట్ర జేఏసీ కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ హాజరుకానున్నారని అలాగే విశిష్ట అతిథులుగా తోట్ల రాఘవేంద్ర ముదిరాజ్, రాసాల వినోద్ యాదవ్, పూసల సాయిబాబా పాల్గొననున్నారు. ఉమ్మడి జిల్లా చైర్మన్ చంద మల్లయ్య, ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ మేకల సుమన్ కూడా సభలో పాల్గొంటారని ఈ చారిత్రాత్మక మహాసభను విజయవంతం చేయడానికి భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన ప్రజాస్వామ్య వాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల స్టీరింగ్ కమిటీ సభ్యులు కుర్రి స్వామినాథన్, కోగిల జితేందర్, ఇంజపెల్లి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# అరుదైన "రోగర్స్ సిండ్రోమ్"పై విజయవంతమైన చికిత్స

- **2 నెలల శిశువుకు కొత్త జీవం ఇచ్చిన మెడికవర్ వైద్యులు**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** వరంగల్ మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు అరుదైన వైద్య ఘనత సాధించారు. ప్రపంచవ్యాప్తంగా వందకు లోపే నమోదైన అత్యంత అరుదైన "రోగర్స్ సిండ్రోమ్" కేసును 2 నెలల శిశువులో గుర్తించి విజయవంతంగా చికిత్స అందించారు. శనివారం ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వైద్యులు మాట్లాడుతూ శిశువును మొదట తీవ్ర రక్తహీనత (అనీమియా) సమస్యతో ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు నిర్వహించిన ప్రాథమిక పరీక్షల్లో రక్తంలో చక్కెర స్థాయిలు 500 ఎంజీ/డీఎల్ కంటే ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడంతో పరిస్థితి విషమంగా మారింది. పెడియాట్రిక్స్ విభాగాధిపతి డా. అశ్రిత రావు పర్యవేక్షణలో తక్షణమే రక్త మార్పిడి నిర్వహించి, రక్తంలో చక్కెర నియంత్రణ కోసం స్లైడింగ్ స్కేల్ విధానంలో ఇన్సులిన్ చికిత్స ప్రారంభించారు. తరువాత వ్యాధి అసలు కారణాన్ని గుర్తించేందుకు సమగ్ర వైద్య పరీక్షలు చేపట్టారు. కన్సల్టెంట్ పాథాలజిస్ట్ డా. లత మంచాలా, డా. అశ్రిత రావు కలిసి బోన్ మారో ఆస్పిరేషన్ నిర్వహించారు. అదనంగా ఆధునిక జన్యు పరీక్ష ద్వారా "రోగర్స్ సిండ్రోమ్" నిర్ధారణ జరిగింది. సకాలంలో చికిత్స, వివిధ వైద్య విభాగాల సమన్వయం, నిరంతర పర్యవేక్షణ ఫలితంగా శిశువు ఆరోగ్యం మెరుగుపడింది. ప్రస్తుతం శిశువు స్థిరంగా ఉండడంతో డిశ్చార్జ్ చేసి, తగిన వైద్య సూచనలు మరియు ఫాలో-అప్ ప్రణాళిక అందించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ శిశువుల్లో కనిపించే అరుదైన మరియు ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కోవడంలో ముందస్తు గుర్తింపు, ఆధునిక నిర్ధారణ పద్ధతులు, సమన్వయ వైద్యం అత్యంత కీలకమని పేర్కొన్నారు. క్లిష్టమైన మరియు అరుదైన కేసుల్లో కూడా ఆధునిక సదుపాయాలతో నాణ్యమైన, కరుణతో కూడిన వైద్య సేవలు అందిస్తూ మెడికవర్ హాస్పిటల్స్ మరోసారి తన ప్రతిభను చాటిందని తెలిపారు.

## హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- **ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి):** వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని హనుమాన్ దేవాలయం ఓసిటి ప్రాంతంలో శనివారం నిర్వహించిన హిందూ ధర్మ సమ్మేళన కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని సూచించారు. సమాజంలో ఐక్యతను పెంపొందించేందుకు, సాంప్రదాయ విలువలను కాపాడుకోవడానికి ఇలాంటి ధర్మ సమ్మేళనాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువత హిందూ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవిస్తూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, బస్తి వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చిత్తశుద్ధి ఉంటే 'అందుగుతండ-నాచారం' రోడ్డుకు అనుమతులు తీసుకురావాలి

- **మంత్రి శ్రీధర్ బాబుకు బిఆర్ఎస్ నేతల సవాల్**



**మల్హర్, ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి:** మల్హర్ రావు మండల అభివృద్ధి రూపురేఖలు మార్చిన ఘనత కేవలం మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌దేనని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. శనివారం పెద్దతూండ్ల గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. గత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని ఏకరువు పెట్టారు. కిష్రావుపల్లి - భూపాలపల్లి అటవీ అనుమతులను పుట్ట మధూకర్ జెడ్పీ చైర్మన్‌గా ఉన్నప్పుడే సాధించారని గుర్తుచేశారు. ఖమ్మంపల్లి, ఆరేవాగు, శాతరాజుపల్లి బ్రిడ్జిల నిర్మాణం ఆయన చిత్తశుద్ధికి నిదర్శనమని కొనియాడారు.ప్రస్తుత మంత్రి శ్రీధర్ బాబు అటవీ అనుమతులు సాధించడం లో పూర్తిగా విఫలమయ్యారని, బీఆర్ఎస్ ఆందోళనల వల్లే పనులు సాగుతున్నాయని విమర్శించారు. అభివృద్ధిపై చర్చకు సిద్ధమా? అని కాంగ్రెస్‌కు సవాల్ విసిరిన నేతలు.. శ్రీధర్ బాబుకు నిజంగా అభివృద్ధిపై ప్రేమ ఉంటే, నిలిచిపోయిన అందుగు తండ బిటి రోడ్డు, శాత్రాజ్ పల్లి-నాచారం రోడ్డుకు వెంట నే అ టవీ అనుమతులు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నారా రమేష్, మాజీ సర్పంచ్ విజయ-నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు మందపల్లి శ్రీధర్, జక్కుల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు .

## అనుమతులు రాలేదన్న వారే పాలాభిషేకాలు చేయడమా కాంగ్రెస్ నాయకుల ధ్వజం




**మల్హర్, ఏప్రిల్ 24 ప్రజాజ్యోతి :** తాడిచెర్ల - భూపాలపల్లి అటవీ రహదారి అనుమతులు మంత్రి శ్రీధర్ బాబు చొరవతోనే వచ్చాయని, దీనిపై బీఆర్ఎస్ నేతలు పాలాభిషేకాలు చేయడం సిగ్గు చేటు అని మల్హర్ రావు మండల కాంగ్రెస్ నేతలు విమర్శించారు. శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పెద్దతూండ్ల గ్రామంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. గతంలో అనుమతులు రాలేదని విమర్శించిన వారే, ఇప్పుడు క్రెడిట్ కోసం పాలాభిషేకాలు చేస్తూ క్రెడిట్ కోసం పాకులాటలాడడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు. మాజీ ఎంపీపీ చింతలపల్లి మలహల్ రావు, మాజీ ఫాక్స్ చైర్మన్ ఇప్ప మొండయ్య, సర్పంచ్ బండారి నర్సింగం, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, మాజీ సర్పంచ్ రాజు నాయక్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి రాజసమ్మయ్య, యూత్ వైస్ ప్రెసిడెంట్ అడ్డూరి శివ, వార్డ సభ్యులు తాటికొండ కేశవచారి, జంబోజు సంధ్యరాణి రవీందర్, బియ్యని రాజమౌళి, బొంతల రవి, గోవర్ధన్, కుమార్, కిషన్ నాయక్, వెంకటస్వామి, శ్రీనివాస్, ప్రభాకర్, హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన టిపిసిసి ఉపాధ్యక్షులు



**పాలకుర్తి ఏప్రిల్ 25 / ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా సమీపంలోని బుర్ర వెంకన్న కామార్తె నూతన వధూవరులు కుటుంబ సభ్యుల తో ఆప్యాయం గా మాట్లాడి, నూతన వధూవరులను ఆశీర్వ దించి శుభాకాంక్షలు తెలిపారు.బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, ఎండి మదర్, ఆకుల నాగ రాజు, గాదాపాక భాస్కర్, పట్టణ అధ్యక్షులు కమ్మగాని నాగన్న గౌడ్, కార్యదర్శి పన్నీరు వెంకన్న, ఎండి యాకుబ్, సలేంద్ర శ్రీనివాస్, పెనుగొండ రమేష్, గడ్డం యాక సోమయ్య, దేశబోయిన ప్రశాంత్, పార్టీ సీనియర్ నాయకు లు కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాడు తల్లి.. నేడు తండ్రి.. కన్నీటి మధ్య నిలిచిన ఇద్దరు చిన్నారుల జీవితం



**పర్వతగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామం లో హృదయాన్ని కదిలించే విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఉడుతల సుధాకర్ అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందగా, అతని ఇద్దరు చిన్నారులు ఒక్కసారిగా ప్రపంచంలో ఒంటరిగా మిగిలిపోయారు. ఇప్పటికే కొన్ని సంవత్సరాల క్రితం తల్లి ఉడుతబోయిన మౌనికను కోల్పోయిన ఈ పిల్లలకు తండ్రే అన్నీ. తల్లి ప్రేమ కోల్పోయిన బాధను తండ్రి ఒడిలో మరిచిపోవాలని ప్రయత్నించిన చిన్నారుల జీవితంలో ఇప్పుడు ఆ తండ్రి నీడ కూడా కరిగిపోయింది. ఇంట్లో ఒక్కసారిగా నిశ్శబ్దం తల్లిదండ్రుల ముద్దు మురిపాలు మాయమై కన్నీళ్లే మిగిలిన వాతావరణం. పెద్దవాడైన శివ ఆరవ తరగతి చదువుతుండగా, చిన్నవాడైన హన్సిక్ మూడవ తరగతిలో ఉన్నాడు. పాఠశాలకు వెళ్లాల్సిన వయసులో ఇప్పుడు జీవితం ఎలా కొనసాగించాలన్న ఆలోచనే వారి ముందున్న పెద్ద ప్రశ్నగా మారింది. వాళ్ల చిన్న చేతుల్లో పుస్తకాలు ఉండాల్సిన చోట భవిష్యత్తుపై భయం నిండిపోయింది. పేదరికం వెంటాడుతున్న ఈ కుటుంబానికి ఆదుకునే వారు ఎవరూ లేని పరిస్థితి. ఒక్కసారిగా తల్లిదండ్రుల ప్రేమ, అండ, ఆపన్నహస్తం అన్నీ కోల్పోయిన ఈ చిన్నారుల పరిస్థితి చూస్తే గ్రామస్థుల కళ్లలోనూ కన్నీళ్లు ఆగడం లేదు. ఇప్పుడు ఈ పిల్లలకు అవసరం కేవలం సహాయం కాదు ఒక భరోసా, ఒక అండ, ఒక భవిష్యత్తు.8801802324 సహాయం కొరకు గూగుల్ పే,ఫోన్ పే తోట వీర శేఖర్. మనసున్న దాతలు, సేవా సంస్థలు ముందుకు వచ్చి ఈ చిన్నారుల జీవితానికి వెలుగు నింపాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

## ఉచిత మొబైల్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ ను సద్వినియోగం చేసుకోండి

- **ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాషబోయిన పోశాలు యాదవ్**



**వెంకటాపూర్ ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి ):** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో జిల్లా క్షయ(టిబి) నివారణ కార్యక్రమంలో భాగంగా మొబైల్ చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ ను నిర్వహించారు.ఈ క్యాంప్ ను ఎల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ బాషబోయిన పోశాలు యాదవ్,ఎంఎల్ హెచ్ పి అనిత శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..క్షయ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా డయాబెటిక్, హైపర్ టెన్షన్,జ్వరం,దగ్గు, ఇతర వ్యాధులు కలిగిన ప్రతి ఒక్కరు చెస్ట్ ఎక్స్ రే స్క్రీనింగ్ చేయించుకోవాలని కోరారు ప్రస్తుతం టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు జిల్లాలో హై రిస్క్ ఉన్న గ్రామాలలో ఈ విధంగా ఎక్స్ రే స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ క్యాంప్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి,ఉపసర్పంచ్ పులి నర్సయ్య,ఎన్ టిఈపి టిబి ల్యాబ్ సూపర్వైజర్ చంద్రమౌళి,టిబి అలెర్ట్ ఇండియా ప్రతినిధులు,జిల్లా కో ఆర్డినేటర్ టి.రాజు,ఎక్స్ రే టెక్నీషియన్ సంతోష్, ఏఎన్ ఎం లక్ష్మి,సుశీల,ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆశా వర్కర్లు లలిత,రాణి,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి భరోసా ఇచ్చిన కొయ్యూరు సర్పంచ్ కొండ రాజమ్మ

**మల్హర్, ఏప్రిల్ 25 ప్రజాజ్యోతి:** మండలంలోని కొయ్యూరు గ్రామానికి చెందిన గుంటి లక్ష్మయ్య ఇటీవల మరణించగా తొమ్మిదవ రోజు సందర్భంగా, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు శ్రీనుబాబు ఆదేశాల మేరకు శనివారం కొయ్యూరు గ్రామ సర్పంచ్ కొండ రాజమ్మ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారికి 25 కేజీల బియ్యం బ్యాగును మరియు నిత్యావసర సామాగ్రిని అందజేశారు. ప్రభుత్వం మరియు తామంతా ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని ఆమె భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు యూత్ అధ్యక్షులు లాకావత్ రాజేందర్, దేవాలయ కమిటీ అధ్యక్షులు లచ్చయ్య, సీనియర్ నాయకులు రవీందర్ నాయక్, పెరుమళ్ళ మల్లేష్, గుంటి బాపు, బిస్కుల అశోక్, సురేష్, శ్రీనివాస్, పెరుమండ్ల సమ్మయ్య, గుంటి రాజయ్య, జంగ సత్యం, ఎల్లయ్య, కుమార్, నిరటి విష్ణువర్ధన్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మీ సేవా సర్వర్ బంద్

- రెండు రోజులుగా నిలిచిపోయిన మీ సేవలు
- పేమెంట్ గేట్ వే లోపాలతో నిలిచిపోయిన సేవలు

**వరంగల్ , ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర వ్యాప్తంగా "మీ సేవ" కేంద్రాల సేవలు నిలిచిపోయాయి. గత రెండు రోజులుగా సర్వర్లు సరిగా పని చేయకపోవడంతో పలు సేవలు పూర్తిగా స్థంభించి పోయాయి. పేమెంట్ గేట్వేలో తలెత్తిన సాంకేతిక సమస్యల కారణంగా ఆన్‌లైన్ చెల్లింపులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు వంటి వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఆదాయ ధృవపత్రాలు, కుల




ధృవపత్రాలు, రేషన్ కార్డు సంబంధిత సేవలు, పింఛన్ దరఖాస్తులు వంటి అవసరాల కోసం మీ సేవ కేంద్రాలకు వస్తుండగా, సర్వర్ పనిచేయకపోవడంతో గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది. కొంతమంది అయితే పనులు పూర్తి కాకపోవడంతో నిరాశగా వెనుదిరుగుతున్నారు. ఇక కేంద్ర నిర్వాహకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మీ సేవకు వచ్చే కొందరు అర్థం చేసుకో కుండా ఇబ్బంది పెడుతున్నట్టు మీ సేవ ఆపరేటర్లు వాపోతున్నారు. రోజువారీ ఆదాయం పూర్తిగా ఆగిపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వారు చెబుతున్నారు. "సర్వర్ ఎప్పుడు వస్తుందో తెలియదు... పై అధికారుల నుంచి కూడా స్పష్టత లేదు" అని పలువురు నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యపై సంబంధిత ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకొని సర్వర్లను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా అత్యవసర సేవలు నిలిచిపోవడం వల్ల ప్రజలకు ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని వారు పేర్కొంటున్నారు. ప్రభుత్వం త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు.

››› టెక్నీకల్ సమస్య వచ్చింది, టీం వర్క్ చేస్తున్నారు, సహకరించాలి..

**మీ సేవ ఆపరేటర్ల రాష్ట్ర అధ్యక్షులు 'రావిపాటి దేవేందర్ రావు'**

మీ సేవ పేమెంట్ గేట్ వే లో టెక్నీకల్ సమస్య వచ్చింది. అది గుర్తించి సమస్య పరిష్కారం చేసే దిశగా టీం వర్క్ చేస్తున్నారు. మీ సేవ సర్వర్లలో ఏర్పడిన సమస్యను పరిష్కరించేందుకు టెక్నీకల్ సిబ్బంది పని చేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. ఒకటి రెండు రోజుల్లో సమస్య లేకుండా మీ సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



## వంచనగిరిలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి..!

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ డిమాండ్



**గీసుగొండ,ఏప్రిల్25(ప్రజాజ్యోతి):** మండలంలోని వంచనగిరి గ్రామ సహకార సంఘం పరిధిలో వెంటనే మక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి,ఈ ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం వంచనగిరి గ్రామ సహకార సంఘం కార్యాలయం ముందు గ్రామ సర్పంచ్ కొమ్ముల కమల–బిక్షపతి అధ్యక్షతన రైతులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను మద్దతు ధరకు అమ్ముకోవడానికి రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని, సహకార సంఘాలు రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు.ఈ సొసైటీలో పంటను నిల్వ చేసుకోవడానికి రెండు ఆరు మెట్రిక్ టన్నుల గోదాములు ఖాళీగా ఉన్నాయని,గతంలో ఇక్కడ కొనుగోలు కేంద్రాలు సజావుగా సాగాయన్నారు.కానీ ఇప్పుడు అధికారులు కేంద్రం ఏర్పాటులో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ కేంద్రం లేకపోవడంతో రైతులు గత్యంతరం లేక ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయిస్తున్నారని,దీనివల్ల క్వింటాకు రూ.500 నుండి రూ.600 వరకు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ఎమ్మెల్యే వెంటనే చొరవ చూపి,తక్షణమే కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి రైతులకు న్యాయం చేయాలని కోరారు.గోదాములు సిద్ధంగా ఉన్నా కేంద్రం తెరవకపోవడం వల్ల రైతులు అయోమయంలో ఉన్నారని అధికారులు స్పందించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని సోమిడి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మోకిడే పేరయ్య,బెంబెరీ రామారావు,తిరుపతి,బిక్షపతి,కుపాల భాస్కర్,అమీర్ శెట్టి రాజు,రంపిస తిరుపతి,జి .కృష్ణ,రంపిస రంజిత్,రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఈసిఇసిడే వేడుకలు

- పిల్లల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ సేవలను వినియోగించుకోవాలి

**కన్నాయిగూడెం,ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా కన్నాయిగూడెం మండలపరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం సంసిద్ధత మేళా, గ్రాడ్యుయేషన్ డే,ఇసిసిఇడే కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.లక్ష్మీపురం,దేవాదుల,బుట్టాయిగూడెం, గుత్తేవుల అంగన్వాడీ కేంద్రాలలో కార్యక్రమాలు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా సంక్షేమ అధికారి ఈ ప్రేమలత మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ఏమాత్రం తగ్గకుండా అంగన్వాడీ కేంద్రాలు కూడా నాణ్యమైన విద్యను అందిస్తున్నాయని తెలిపారు. పిల్లలకు ఆటలు,పాటల ద్వారా విద్యాబోధన చేయడం ద్వారా వారి భాషానైపుణ్యాలు,మేధస్సు, సామాజికాభివృద్ధి,సృజనాత్మకత పెంపొందుతాయని చెప్పారు.ఈ అభివృద్ధి దశలను తల్లిదండ్రులు గమనించి ప్రోత్సహించాలని సూచించారు.గర్భిణీలు,బాలింతలు అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషక ఆహారాన్ని వినియోగించు కోవాలని కోరారు.ఈ సందర్భంగా సర్పంచ్ అంబలి సౌజన్య మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో అందించే అన్ని సేవలను తల్లిదండ్రులు పూర్తిగా ఉపయోగించుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్వైజర్ పుష్పావతి, అంగన్వాడీ టీచర్లు రజిత, ఖమరున్నీషా,అనితతో పాటు మదర్స్ తదితరులు పాల్గొన్నారు.




## తీగరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా 'గ్రాడ్యుయేషన్ డే'...!

- చిన్నారులకు ఒత్తిడి లేని విద్యను అందించాలి:సిడిపిఓ దిబెరా



**సంగెం,ఏప్రిల్25 (ప్రజాజ్యోతి ):** మండలంలోని తీగరాజుపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో 'గ్రాడ్యుయేషన్ డే' వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ప్రీ–స్కూల్ పూర్తి చేసుకుని ప్రాథమిక పాఠశాలల్లోకి అడుగుపెడుతున్న చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట సిడిపిఓ దిబెరా హాజరై మాట్లాడారు.చిన్న పిల్లల మనస్తత్వం ఎంతో సున్నితమైనదని,వారిపై ఎలాంటి చదువుల ఒత్తిడి పెంచకూడదని ఆమె సూచించారు.పిల్లలు ఆడుతూ పాడుతూ నేర్చుకునేలా ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అందించాలని కోరారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల మానసిక వికాసానికి పెద్దపీట వేయాలని ఆమె సిబ్బందికి సూచించారు.ఈ వేడుకలో గ్రామ సర్పంచ్ గోపాల్,ఉపసర్పంచ్ ప్రవీణ్ కుమార్,అంగన్‌వాడీ సూపర్వైజర్ రేవతి,అంగన్‌వాడీ టీచర్లు,ఆయాలు,తదితరులు పాల్గొన్నారు.

## మిత్రుల చేయూత..

- స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచిన 10వ తరగతి మిత్రులు



**పర్వతగిరి, ఏప్రిల్ 25 (ప్రజాజ్యోతి)** మండలంలోని రావురు గ్రామానికి చెందిన దామెర శ్రీనివాస్ ఇటీవల అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో శనివారం ఆయన దశదిన కర్మ కార్యక్రమం సందర్భంగా శ్రీనివాస్‌తో కలిసి చదివిన 10వ తరగతి స్నేహితులు ప్రత్యేకంగా మిత్రుల చేయూత పేరుతో సహాయ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్నేహితులంతా ఒక్కటై, శ్రీనివాస్ కుటుంబానికి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ముఖ్యంగా కుటుంబ పరిస్థితులను, చిన్నారుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఈ నిధులను సమీకరించినట్లు వారు తెలిపారు. సేకరించిన మొత్తాన్ని శ్రీనివాస్ చిన్న కుమార్తె పేరపై ఫిక్స్డ్ డిపాజిట్‌గా జమ చేయాలని నిర్ణయించడం విశేషం. దీని ద్వారా ఆమె భవిష్యత్తుకు కొంత భరోసా కల్పించాలని స్నేహితులు భావించారు. ఈ సందర్భంగా స్నేహితుల ఐక్యత, మానవత్వం ప్రతిఫలించగా, గ్రామస్తులు మరియు స్థానికులు వారి సేవాభావాన్ని ప్రశంసించారు. స్నేహం అంటే కష్టకాలంలో అండగా నిలవడమే అని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

## ఎల్ఐసి ఏజెంట్ల హక్కుల కోసం పోరాటం అవసరం

- లియాఫి 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశంలో నేతల పిలుపు

**వరంగల్ సిటీ, ఏప్రిల్ 25(ప్రజాజ్యోతి ):** భారతీయ జీవిత బీమా ఏజెంట్ల సమాఖ్య (లియాఫి) 1964 వరంగల్ డివిజన్ కార్యవర్గ సమావేశం శనివారం నగరంలోని శంభునిపేట లో గల వారాహి కన్వెన్షన్ హాల్ లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డివిజన్ అధ్యక్షులు పులి సుధాకర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్ఐసి ఏజెంట్లు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించారు. ఏజెంట్ల హక్కుల సాధన కోసం పోరాటం చేయడంలో ఎలాంటి వెనుకడుగు వేయకూడదని ఆయన పిలుపునిచ్చారు. అఖిల భారత లియాఫి కార్యవర్గ సభ్యుడు వై.వి. కృష్ణారావు మాట్లాడుతూ ప్రతి ఏజెంట్ తన వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటూనే హక్కుల పరిరక్షణ కోసం కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ సమావేశం ద్వారా ఏజెంట్ల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు భవిష్యత్తులో సమస్యల పరిష్కారం కోసం సమష్టిగా కృషి చేయాలని నేతలు సూచించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రధాన కార్యదర్శి మోహన్ రావు, కోశాధికారి ప్రభాకర్, ఉపాధ్యక్షులు గుండు సదానందం, పొలిటికల్ యాక్షన్ కమిటీ చైర్మన్ వెంకటనారాయణ, గౌరవ అధ్యక్షులు గోపాల్ రావు, బెల్లంకొండ శ్రీనివాస్, డివిజన్ రెసిడెంట్ సెక్రటరీ పబ్బా రాజా శ్రీనివాసరావు, కూన మొగిలి మరియు 13 బ్రాంచ్ లకు చెందిన అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, డివిజన్ మహిళా నాయకురాలు ప్రతిమతో పాటు సుమారు 150 మంది ఏజెంట్లు హాజరయ్యారు.

